సన్నాలకు బోనస్ ఏది..?

- ఊరించి ఉసూరుమనిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం
- రాష్ట్రమంతటా లక్షల మంది రైతుల ఎదురుచూపులు
- కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రూ.87.65కోట్ల బోనస్ బకాయిలు
- ఇస్తరా.. ఇవ్వరా..? స్పష్టతనివ్వని అధికారులు
- ఇదే అదనుగా చేతులెత్తేస్తున్న సీడ్ కంపెనీ దారులు
- రెంటికి చెడ్డ రేవడిలా మారుతున్న అన్నదాతల పరిస్థితి

కరీంనగర్, మే 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సన్నరకం ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మద్దతు ధరతోపాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, ఇప్పుడు ఆ విషయాన్ని మరచిపోయింది. ప్రస్తుత యాసంగి సీజన్‌లో గత రెండునెలలుగా కొనుగోళ్లు జరుగుతున్నా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క రైతుకు కూడా సన్నాలకు బోనస్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దంపడుతున్నది. వానకాలం పంటలు వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైన తరుణంలో బోనస్ డబ్బుల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇవ్వడం లేదు కాబట్టి.. తాము అదనపు రేటు ఇవ్వబోమంటూ సీడ్ కంపెనీయజమానులు కొర్రీలు పెడుతున్నారు. దీంతో రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. బోనస్ ఇస్తారా? ఇవ్వరా? ఇస్తే ఎప్పుడిస్తారన్న దానిపై అధికారులతోపాటు ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే బోనస్ రూపంలో రూ.87.65 కోట్ల బోనస్ రావాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి.

ఏదీ బోనస్..?

ఈ యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు సన్నాలకు బోనస్ ఇవ్వని ప్రభుత్వం గత వానకాలంలో కూడా మూడు నెలల తర్వాత జమచేసింది. అప్పట్లో రైతులు ఆందోళనకు దిగితే తప్ప బోనస్ జమచేయలేదు. ఇంకా కొంత మందికి అప్పటి బోనస్ బకాయిలున్నాయని తెలిసింది. ఈ యాసంగిలోనైనా సన్నాలకు, బోనస్ వస్తుందని రైతులు ఆశించారు. కానీ వారి ఆశలు ఈసారి కూడా నెరవేరడం లేదు. తాము అధికారంలోకి వస్తే పండించిన ప్రతీ పంటకు కనీస మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కిన విషయం తెలిసిందే. కానీ సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని చెప్పి, అదైనా క్రమంగా ఇవ్వడం లేదు. దొడ్డు రకం ధాన్యంతో కలిపి సన్న రకాలను కొనుగోలు చేస్తున్న సర్కారు, కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2,320 చెల్లించి, బోనస్‌ను మాత్రం పెండింగ్‌లో పెడుతున్నది. ఆ సన్నాలకు సైతం సవాలక్ష నిబంధనలు పెట్టి, ఆ ప్రకారం ధాన్యం ఉన్నప్పుడే కొనుగోలు చేస్తున్నారు.

కరీంనగర్ ఉమ్మడిజిల్లాలో రూ.87.65 కోట్లు బకాయిలు

రాష్ట్రవ్యాప్తంగా బోనస్ కోసం లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారు. ఒక్క ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రూ.87.65 కోట్ల బోనస్ రైతులకు రావాల్సి ఉంది. ఈ సీజన్‌లో కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 31,612 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం కొనుగోళ్లు జరుగగా, వీటికి ప్రతి క్వింటాలుకు రూ.500 చొప్పున రూ.15.81 కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది. అలాగే పెద్దపల్లి జిల్లాలో 64,955 మెట్రిక్ టన్నుల సన్నాలు కొనగా, రూ.32 కోట్ల బోనస్ పెండింగ్‌లో ఉంది. జగిత్యాల జిల్లాలో 2,424 మెట్రిక్ టన్నులకు రూ.1.21 కోట్ల బోనస్ ఇవ్వాలి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 77,272 క్వింటాళ్లకు బోనస్ రూ.38.634 కోట్లు చెల్లించాల్సి ఉంది.

అదే బాటలో సీడ్ కంపెనీలు..

స్పష్టత ఇవ్వని అధికారులు

సన్నరకాలను పలు సీడ్ కంపెనీలు సైతం కొనుగోలు చేస్తాయి. ఇందుకోసం ఆర్గనైజర్లను పెట్టుకొని రైతుల వద్ద నుంచి సేకరిస్తారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుంది కాబట్టి, ఆ రేటుతోనే అంటే మద్దతు ధర, బోనస్ కలిపి రూ.2,820చొప్పున కొనుగోలు చేయడానికి రైతులతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఇప్పుడు సర్కారు బోనస్ ఇవ్వడం లేదు కాబట్టి సీడ్స్ కంపెనీలు సైతం క్వింటాలుకు రూ.2,500 మాత్రమే చెల్లిస్తామంటూ కొర్రీలు వేస్తున్నాయి. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఇటీవల ఇదే విషయమై వివాదం చోటుచేసుకుంది. ప్రభుత్వం బోనస్ ఇస్తే తాము కూడా మిగిలిన డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

సీనియర్ జర్నలిస్టు జాగర్లమూడి రామకృష్ణ ఇక లేరు

- అనారోగ్యంతో హైదరాబాద్‌లో కన్నుమూత
- మాజీ సీఎం కేసీఆర్ సంతాపం

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 30 (నమస్తే తెలంగాణ): సీనియర్ జర్నలిస్టు జాగర్లమూడి రామకృష్ణ శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో కన్నుమూశారు. బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం రామకృష్ణ పార్థివ దేహాన్ని హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలోని సారథి స్టూడియో వెనకనున్న అశ్విన్ అపార్ట్‌మెంట్‌లో ఉంచనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. జాగర్లమూడి మృతికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంతాపం తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా పలు మీడియా సంస్థల్లో పనిచేసి, పాత్రికేయుడిగా పత్రికా రంగానికి ఆయన అందించిన సేవలు మరవలేనివని కొనియాడారు. రామకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'పెంగ్విన్' ఘరానా మోసం

- పోలీసు కేసు నమోదు

జీడిమెట్ల, మే 30: పెట్టుబడి పెట్టిన సొమ్ముకు రెట్టింపు డబ్బులు ఇస్తామంటూ ఇన్వెస్టర్లకు ఆశ చూపి పెంగ్విన్ సెక్యూరిటీస్ సంస్థ ఘరానా మోసానికి పాల్పడింది. 3 నెలలుగా డబ్బులు ఇవ్వకపోవడంతో మోసపోయామని గ్రహించిన 13 మంది పెట్టుబడిదారులు శుక్రవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిని ఆ సంస్థ రూ.6.5 కోట్లకు మోసగించినట్టు తెలిసింది.

48 దవాఖానాలకు సర్కారు నోటీసులు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): వైద్య విధాన పరిషత్ పరిధిలోని 48 దవాఖానాలకు సర్కారు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఆయా దవాఖానల సూపరింటెండెంట్‌లకు షోకాజ్ నోటీసులు అందజేశారు. ఇన్ పేషెంట్లకు సరైన డైట్, మెనూ పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్టు ఉన్నతాధికారులు తెలిపారు.

2004తోనే తెలంగాణలో బాబు చరిత్ర ముగిసింది

- ఆంధ్రప్రదేశ్ మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకు?
- హైదరాబాద్ గురించి బాబు మాట్లాడుతుంటే నవ్వొస్తున్నది?
- మహానాడులో చంద్రబాబు వ్యాఖ్యలపై జగదీశ్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్ర 2004తోనే ముగిసిందని మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న జగదీశ్‌రెడ్డి.. టీడీపీ మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని చెప్పారు. ఏపీకి సంబంధించిన మహానాడులో తెలంగాణకు సంబంధించిన ముచ్చటెందుకు? అని సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ అభివృద్ధి తన వల్లే జరిగిందని ఏపీ బాబు గొప్పలు చెప్తుంటే నవ్వొస్తున్నదని ఎద్దేవా చేశారు. 'నిజంగా మీ పరిపాలన గొప్పదే అయితే.. ఏపీ ఆదాయం ఎందుకు పెరగడం లేదు? మీకు ఆంధ్రప్రదేశ్ మీద ప్రేమ లేకనా? ఎప్పటికైనా హైదరాబాద్‌కు రావాల్సిందే కాబట్టి ఆంధ్రను వాడుకుని వదిలేద్దామని అనుకుంటున్నావా? దేని కోసం తెలంగాణ గురించి మహానాడులో మాట్లాడుతున్నవ్.. చంద్రబాబూ?' అని జగదీశ్‌రెడ్డి ఘాటుగా ప్రశ్నించారు. సమైక్య రాష్ట్రంలో చంద్రబాబు పాలన ముగిసిన 2004లో తలసరి ఆదాయం రూ.26 వేల లోపే ఉన్నదని చెప్పారు. ఏపీలో 2014 నుంచి తన ఐదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి ఒక్కసారి గుర్తుచేసుకోవాలని చురకలంటించారు. కేసీఆర్ పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయని, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని వివరించారు.

సైన్యంపై రేవంత్‌వి బాధ్యతారహిత వ్యాఖ్యలు

- సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు: రావుల శ్రీధర్‌రెడ్డి

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): జైహింద్ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సైన్యాన్ని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు పలికారు. సైనికులకు మద్దతుగా రేవంత్ ర్యాలీ చేశారని, కానీ కశ్మీర్‌లో కుంపటి పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. నకిలీ దేశభక్తులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) తిరిగి ఇండియాలో కలిసేదని రేవంత్ అనడం పెద్ద జోక్ అని అన్నారు. సైనికుల త్యాగాలను కాంగ్రెస్, బీజేపీ అవమానించడం సరికాదని, సైన్యానికి దేశం మొత్తం అండగా నిలవాలని కోరారు. తెలంగాణను కేసీఆర్ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారన్న శ్రీధర్‌రెడ్డి.. కాంగ్రెస్ పాలన చూసి మళ్లీ కేసీఆరే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. బీజేపీలో విలీనం కావాల్సిన అవసరం బీఆర్ఎస్‌కు లేదని తేల్చి చెప్పారు.

కాంగ్రెస్‌లో ఉన్నత వర్గాలకే పెద్దపీట!

- హస్తం పార్టీ కమిటీలలో సామాజిక సమతూకమేదీ?
- పదవులు ఉన్న నాయకులకే మళ్లీ పదవులు కట్టబెడతారా?
- ఆ నియామకాలు చట్టవిరుద్ధం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ విమర్శలు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర కాంగ్రెస్‌లో తాజాగా నియమించిన వివిధ కమిటీల్లో ఉన్నత వర్గాలకే పెద్దపీట వేశారని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలను విస్మరించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఈ నియామకాలు సామాజిక న్యాయ సూత్రానికి వ్యతిరేకంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్‌ను ఉల్లంఘిస్తూ, కులగణన స్ఫూర్తిపై ఘోరంగా దాడి చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నినదించిన 'జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్' ఆత్మ ఈ నియామకాలలో ఎక్కడ ఉన్నది? అని ప్రశ్నించారు. తక్కువ వర్గాలను వ్యవస్థాపితంగా అణిచివేయడమే కాకుండా, వారి రాజకీయ శక్తిని పూర్తిగా నిరాకరించారని పేర్కొన్నారు. మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించలేదని ధ్వజమెత్తారు. 'రాష్ట్ర ఆర్థిక కమిషన్, వ్యవసాయ కమిషన్ లాంటి రాజ్యాంగ పదవులు అనుభవిస్తున్న కొందరు నేతలనే తిరిగి పార్టీ కమిటీలలో కీలక పదవుల్లో నియమించడం చట్ట రీత్యా పెద్ద తప్పిదమని తెలిపారు. సబ్బండ వర్ణాలకు ఆయా కమిటీల్లో ప్రాతినిధ్యం ఎక్కడా కనిపించడంలేదని విమర్శించారు. ఈ కాంగ్రెస్ కమిటీ నియామకాలు పొరపాటుగా జరిగినవి కాదని, కావాలనే బహుజన వర్గాలను అణిచివేయడం కోసమేనని, సామాజిక న్యాయాన్ని గంగలో కలిపేసిన చర్య అంటూ ఆయన దుయ్యబట్టారు.

దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతారా?

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ, రాబర్ట్‌వాద్రా దేశ సైనిక శక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను తప్పుబట్టారు. భారత సైన్యం సాధించిన విజయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని నిప్పులు చెరిగారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని ఒప్పుకున్నారని, కానీ కాంగ్రెస్ నేతలు ఈ అంశంలో వితండవాదన చేస్తున్నారని మండిపడ్డారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, అసలు పీవోకేను పాక్‌కు అప్పగించిందే కాంగ్రెస్ పాలనలో అని విమర్శించారు. బీజేపీ హయాంలో ఉగ్రవాదులకు బుద్ధి చెప్పేందుకు సర్జికల్ స్ట్రయిక్స్ చేశామని.. కాంగ్రెస్ హయాంలో ఒక్కసారైనా సర్జికల్ స్ట్రయిక్స్ చేశారా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.

బోనస్ డబ్బులు ఎప్పుడిస్తరు?

- జిల్లా అదనపు కలెక్టర్‌ను ప్రశ్నించిన మహిళా రైతు
- సమాధానం చెప్పకుండానే వెళ్లిపోయిన అధికారులు

తొర్రూరు, మే 30 : 'బోనస్ డబ్బులు ఎప్పుడొస్తయి సారూ' అంటూ ఓ మహిళా రైతు అధికారులను ప్రశ్నించగా, వారు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. శుక్రవారం అదనపు కలెక్టర్ వీర బ్రహ్మచారితోపాటు పలువురు అధికారులు మహబూబాబాద్ జిల్లా అమ్మాపురం, మాటేడు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మాపురం గ్రామానికి చెందిన మహిళా రైతు గుంటుక సోమలక్ష్మి తన గోడును వెళ్లబోసుకున్నారు. 'మాకు యాసంగి బోనస్ డబ్బులు ఇప్పటికీ పడలేదు. ఎందుకు రాలేదని అడిగితే అదనపు కలెక్టర్ ఏం చెప్పకుండా కారెక్కి వెళ్లిపోయారు' అని సోమలక్ష్మి ఆవేదన వ్యక్తంచేసింది. 'గత వానకాలంలో 3 ఎకరాల్లో ధాన్యం పండించిన. దాదాపు 18 క్వింటాళ్ల వడ్లను ప్రభుత్వ మార్కెట్‌లో అమ్మినా రూపాయి బోనస్ కూడా మా ఖాతాలోకి రాలేదు. రూ.9 వేల బోనస్ డబ్బులు వస్తాయని ఆశ పడ్డా.. కానీ, ఇప్పటికీ పైసా రాలేదు. ఇక ఇప్పుడు యాసంగి పంటను అప్పు తెచ్చి సాగు చేసిన. వడ్లు చేతికొచ్చాక కొనుగోలు కేంద్రానికి తీసుకుపోయిన. 30 రోజులైనా ఒక్క గింజ కూడా కాంటా వేయలేదు. పాత బకాయిలు ఇవ్వకుండా, కొత్త పంట కూడా తీసుకోకపోతే మేమెలా బతుకుతాం? ఇప్పుడు వానకాలం పంట కోసం దుక్కి దున్నుతున్నం. కానీ, పైసలు లేవు. పాత బకాయిలు రాకపోవడంతో కొత్త పనులు ప్రారంభించలేక ఇబ్బంది పడుతున్నం. సర్కార్ వెంటనే స్పందించి గత వానకాలం, యాసంగి పంటల బోనస్ డబ్బులను విడుదల చేయాలి' అని ఆమె వేడుకున్నది. కాగా అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కృష్ణవేణి, డీపీఆర్‌వో రాజేంద్రప్రసాద్,తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో రాంనర్సయ్య, ఆర్ఐ బషీర్, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.

GOVERNMENT OF INDIA
DIRECTORATE GENERAL OF EMPLOYMENT
MINISTRY OF LABOUR & EMPLOYMENT
NATIONAL CAREER SERVICE CENTRE FOR SC/ST
NSTI CAMPUS, OPPOSITE SHIVAM, SHIVAM ROAD, VIDYANAGAR, HYDERABAD-500007
Tel. No. 040-27408555, Email: k.bhookya@gov.in

Advt. No. 01/2025 / ADMISSION NOTIFICATION -2025-26

National Career Service Centre for SC/ST, Hyderabad is inviting applications from eligible SC/ST jobseekers for the following free of cost job-oriented courses which are likely to commence from 01.07.2025 for academic year 2025-26. During the course period the candidate is entitled for the stipend @ Rs. 1000/- per month. The detail of free courses/training programmes with eligibility criteria is given as under:

Sl. No.	Name of the Courses	Duration of the course	Age Limit	Minimum Qualification	Family Income	Books & Stationary	Likely to be commenced
1	Special Coaching Scheme	One Year	18-27 Years (as on 01-07-2025)	10+2 Passed	Rs. 3.00 Lakh per Annum.	Free	01-07-2025
2	'O' Level Computer Software Training through NIELIT	One Year	18-30 Years (as on 01-07-2025)	10+2 Passed	Rs. 3.00 Lakh per Annum.	Free	01-07-2025
3	'O' Level Computer Hardware Maintenance Training through NIELIT	One Year	18-30 Years (as on 01-07-2025)	10+2 Passed	Rs. 3.00 Lakh per Annum.	Free	01-07-2025
4	Office Automation, Accounting and Publishing Assistant through NIELIT	One Year	18-30 Years (as on 01-07-2025)	10+2 Passed	Rs. 3.00 Lakh per Annum.	Free	01-07-2025
5	Computer Application and Business Accounting Associate through NIELIT	One Year	18-30 Years (as on 01-07-2025)	10+2 Passed	Rs. 3.00 Lakh per Annum.	Free	01-07-2025
6	Cyber Secured Web Development Associate through NIELIT	One Year	18-30 Years (as on 01-07-2025)	10+2 Passed	Rs. 3.00 Lakh per Annum.	Free	01-07-2025

Desirous SC/STs jobseekers may visit **www.ncs.gov.in** or **www.dge.gov.in** and submit their application in the prescribed format to the National Career Service Centre for SC/STs, Hyderabad for participating in the above said program. Last date for submission of application is **15-06-2025**. Candidates would be considered for only one course. The candidates may indicate their choice of courses in order of their preferences. For details candidates may visit to this office or call to 040-27408555 on working days (Monday to Friday) between 09:30 AM to 5:30 PM. Following documents required to be enclosed (Xerox copies):-

1. 10th & 12th Marksheet, 2. Aadhaar Card, 3. Caste Certificate, 4. Family Annual Income Certificate, 5. Bank Passbook copy, 6. Passport size photo, 7.NCS Portal Registration (**https://www.ncs.gov.in**), 8. Copy of Aadhaar Mapped Seeding Status (**https://www.npci.org.in**), 9. Employment Exchange Registration Certificate (**https://employment.telangana.gov.in**), 10. DBT Portal Student Login New Registration (**https://dbtscst.ncs.gov.in**)

Sd/-
Bhookya Kasim
Sub-Regional Employment Officer

ఆందోళన విరమించాలని గ్రామస్థులతో మాట్లాడుతున్న పోలీసులు

మెడికల్ కాలేజీ ప్రహరీ పనుల అడ్డగింత

కొడంగల్ నియోజకవర్గంలోని అప్పాయిపల్లి గ్రామస్థుల ఆందోళన

కొడంగల్, మే 30: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని అప్పాయిపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న వైద్యకళాశాల ప్రహరీ నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకున్నారు. శ్మశానవాటికకు ఐదెకరాల స్థలం కేటాయించిన తర్వాతనే పనులు చేపట్టాలని స్పష్టంచేశారు. మెడికల్ కాలేజీకి చెందిన 60 ఎకరాలకు భూమికి ఆనుకొని శ్మశానవాటిక ఉందని తెలిపారు. మెడికల్ కాలేజీ కోసం భూసేకరణ చేసినప్పుడే శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తామని అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. చెప్పిన ప్రకారం భూమి కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థులతో చర్చించారు. రెండు రోజుల తర్వాత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కరించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో స్థానికులు ఆందోళన విరమించారు.

- ఇంకెన్ని రోజులు ఎండబెట్టాలి?

ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు అవస్థలు పడుతున్నారు. వారం రోజులుగా పడుతున్న వానలతో జొన్నలు తడిసిముద్దయ్యాయి. తడిసిన జొన్నలను మార్కెట్‌కు తీసుకొస్తే తేమ అధికంగా ఉండటంతో కొనుగోలుకు నిర్వాహకులు నిరాకరిస్తున్నారు. దీంతో మార్కెట్ యార్డుల్లోనే పంటను రోజుల తరబడి ఎండబెట్టాల్సి వస్తున్నది. అధికారులు స్పందించి తమ పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

- ఆదిలాబాద్

NCL GROUP
AN ISO 9001 : 2015 COMPANY

NCL INDUSTRIES LTD
7th Floor, NCL Pearl, Near Rail Nilayam, SD Road, Secunderabad - 500026
CIN: L33130TG1979PLC002521 www.nclind.com

EXTRACT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH 2025

(₹ In Lakhs)

PARTICULARS	STANDALONE					CONSOLIDATED				
	Quarter ended 31.03.2025	Quarter ended 31.12.2024	Quarter ended 31.03.2024	Year ended 31.03.2025	Year ended 31.03.2024	Quarter ended 31.03.2025	Quarter ended 31.12.2024	Quarter ended 31.03.2024	Year ended 31.03.2025	Year ended 31.03.2024
	Audited	(Unaudited)	Audited			Audited	(Unaudited)	Audited		
Total Income	39,132.06	34,618.34	42,486.44	1,43,113.46	1,66,162.34	39,189.69	34,647.45	42,551.77	1,43,280.98	1,66,230.30
Net Profit for the period (before tax and Exceptional Items)	889.10	569.60	3,375.62	5,298.88	14,764.82	944.72	531.76	3,355.63	5,286.43	14,666.48
Net Profit for the period before tax (after Exceptional Items)	889.10	569.60	3,375.62	4,292.55	14,764.82	944.72	531.76	3,355.63	4,280.10	14,666.48
Net Profit for the period after tax (after Exceptional Items)	643.84	335.84	2,417.90	2,538.26	9,420.21	693.37	298.00	2,397.92	2,519.73	9,321.86
Total Comprehensive Income (Net of tax) for the period	621.36	335.84	2,376.81	2,515.78	9,379.11	670.89	298.00	2,356.82	2,497.25	9,280.77
Paid up Equity Share Capital (Face Value of Rs. 10/- Each)	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28	4,523.28
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of Previous year)				81,915.21	80,962.58				81,300.93	80,386.83
Earnings per Share (of Rs.10/-each) (not annualised) Basic & Diluted	1.37	0.74	5.23	5.56	20.74	1.48	0.66	5.19	5.52	20.50

1. The above results for the quarter and year ended 31st March 2025 have been prepared in accordance with Indian Accounting Standards ("Ind AS") prescribed under section 133 of the Companies Act 2013 ("the Act") read with the relevant rules issued thereunder and other accounting principles generally accepted in India and the guidelines issued by SEBI. 2.The Audit Committee has reviewed the above results and later the Board of Directors approved the above results and its release in their meeting held on 30th May, 2025. 3. The above is an extract of the detailed format of the Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing and Other Disclosure Requirements) Regulations 2015. The full format of the Audited Financial Results are available on the web sites of Bombay Stock Exchange Ltd (www.bseindia.com) and The National Stock Exchange of India Ltd (www.nseindia.com), and the Company's web site (www.nclind.com).

Secunderabad
30-05-2025

By Order of the Board
For NCL Industries Limited
K GAUTAM - Managing Director

NAGARJUNA CEMENT | NAGARJUNA RMC Powering Constructions | BISON PANEL Cement Bonded Particle Board | BISON Lam Pre-laminated Cement Particle Board | NCLdoor Fit it. Forget it.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/Online Auction/2025-26 PUBLIC NOTICE- GOLD AUCTION 30/05/2025

Notice is hereby given to the public in general and the concerned borrower, in particular, that the undersigned authorised officer of the Federal Bank Ltd, on 27.05.2025 through online portal, https://gold.samil.in Interested buyers may log on to the auction portal or contact the Bank at contact@federalbank.co.in for further information. In case e-auction is not materialised for any reason on the date mentioned above, with respect any or all items of the pledged ornaments, Bank shall be conducting private sale of the items on any subsequent date/s without further notice.

Br. Hyderabad/Alkapur Township: Sri Sai Meadows, 7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Muncipality, Hyderabad, Telegana- 500 089 :- 23256800029432,23256800033857,23256800034782,23256800035207,23256800038755,23256800039027, 23256800039268,23256800039748,23256800045248

Br. Hyderabad/ECIL Cross Roads: Maark Arcade, Mahesh Nagar, Kapra, ECIL Cross Roads, Hyderabad, Telangana - 500 016 :- 16026200024708,16026800051424,16026800052562,16026800053149,16026800053594,16026800053818,16026800054899,16026800059922.

Br. Hanamkonda: 2-8-1045/1/B, KLN Reddy Colony, Hanamkonda, Warangal, Telangana- 506 001 :- 23426800001489.

Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad, Telangana-500004, Ph:040-23322966:- 13326100096324,13326800003317,13326800003416,13326800003302,13326800093449,13326800101622,13326800101903.

Br. Hyderabad/Malakpet: Ground Floor, D NO.16-11-20/6/6/1/1, Opp T V Tower, Gafoor Bagh, Hyderabad, Telangana- 500036, Ph. 24540000:- 16268800061845,16268800061917,16268800062769,16268800063023,16268800063961.

Br. Hyderabad/vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Penama Godown, Bhashyam School, Vanasthalipuram, Rangareddi-500070, Ph no. 9160414430 :- 19436800013786,19436800014816,19436800015716.

Br. Kukatpally: Ground Floor, G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District, Medchal Malkajgiri, Telangana- 500 072, Ph no. 040-23053075 :- 15696800093443,15696800096196,15696800116866,15696800117044,15696800117143, 15696800117580,15696800117630,15696800118448,15696800120667,15696800121007,15696800121014,15696800122424,15696800126109,15696800127647, 15696800133041,15696800133124,15696800138834,15696800141150,15696800145318,15696800145987,15696800127084.

Br. Hyderabad/Madhapur: Plot No 1/3, Sector-I, Opposite Image Hospitals, Hude Techno Enclave, Madhapur P O, Hyderabad, Rangareddi, Telangana- 500 081 :- 15556800006565,15556800006639.

Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Hyderabad, Medchal Malkajgiri, Telangana- 500 047, Ph no. 040-27050638 :- 16878100131548,16878800022385 Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, Telangana-500 082, Ph. no. 040